# 'మదర్ టంగూ'

-డా॥ బి.దామోదరరావు

ఇదేదో 'డెంగ్యూ' వ్యాధి పేరులా వినిపిస్తున్నా, మాతృ భాషకు ఆంగ్లంలో ముద్దు పేరన్నమాట. ఈ 'యుగాడి'కి తెలుగు వాడి, నాడిలో వేగం పెరిగింది- అయినా ఇంట్లో, వొంట్లో కనిపించి కనువిందు చేసేది ఆంగ్లమే- కాదంటారా! అయితే ఇది మీకోసమే-

❖ ❖ ❖

"హల్లో 'శుబ్రావ్' విజిటెబుల్ మార్కెటుకు వస్తావా?" క్వొచ్చెన్ మార్క్ ఫేసని వేరే చెప్పాలా!

"నోనో అబ్రావ్, మా సన్‌ని ఆల్‌ఫ్రెడ్ కాన్వెంటులో డ్రాప్ చేసి రావాలి. ఐ యామ్ వెరీ బిజీ, సారీ" బైక్ మీదే టా, టా.

"ఏమండీ శృతిగారూ- మీరు 'మ్యాట్నిషో'కు వెళ్ళారా ఏమిటీ? 'శాటర్‌డే' మీ కోసం చూశా, అన్నట్టు ఏ 'మూవీ'కి వెళ్ళారూ? హీరో ఎవరూ- హీరోయిన్‌ది నార్త్‌టగదా-" శుభశ్రీ పలకరింపు.

"ప్లీజ్, ఫైవ్ మినిట్స్ వెయిట్ చేయండీ, కర్రీ పూర్తవుతుంది. దానికితోడు డిన్నర్‌లోకి చట్నీ, సూప్, కర్డ్ అన్నీ సిద్ధం చేయాలి" శృతి చిలుకరింపు.

"దాందేముందిలెండి, ఈ సైడ్‌లోని చైర్‌లో కూచుంటా" - శుభశ్రీ.

"వెరీ గుడ్, అక్కడే టీపాయ్‌పై టుడే ఇంగ్లీషు న్యూస్‌పేపరుంది, చూస్తుండు" శృతి.

కాస్సేపు వంటింట్లో చప్పుళ్ళు, తిరిగి రాక-

"అవును మొన్న మండే మన క్లబ్‌లో ఎంబ్రాయిడరీ, మాడ్రన్ కుక్కింగ్, కాస్మోటిక్స్ తయారీలపై హానిశ్రీ చక్కని స్పీచ్ ఇచ్చింది తెలుసా! అంతా వండరయ్యారు, ఓ.. పేంటాస్టిక్" శుభశ్రీ ఉవాచ.

❖ ❖ ❖

సుబ్రావ్, శుబ్రావ్, సుబ్బారావు అనబడే శాస్త్రీ స్కూల్ నుండి వచ్చాడు (క్షమించండి బడి అంటే అర్థంకాదు, గుడి అంటే తెలియదు, ఈ తరానికి)

"హల్లో అబ్రావ్, మార్కెట్‌కు వెళ్ళొచ్చావా? ఏం విజిటెబుల్స్, క్యాబేజి, క్యారట్, టొమాటో, పొటాటో, చికెన్, మటన్, ఫిష్... అంతేకదా. ఇంకా కొత్త ఐటమ్స్ ఏమైనా తెచ్చావా?" ఆసక్తిగా అడిగాడు శుబ్రావ్.

"ఆ.. ఆ.. కొత్త వంటే, 'న్యూ' 'క్యాప్సికమ్' కూడా తెచ్చా, అన్నట్టు ఆబిడ్స్ షాపింగ్‌కు వెళ్తున్నా, ఇప్పుడు మిస్ కావొద్దు ఏదో జస్ట్ కంపెనీ" గట్టిగా అడిగాడు అబ్రావ్.

వై, వై; వైనాట్, పార్టీ ఇస్తావా! మందు పార్టీ కాదోయ్, జస్ట్ టీ పార్టీ" బళ్ళున నవ్వాడు శుబ్రావ్.

"అదేనోయ్ మావాడికి, అంటే, మా సన్‌కి, బెంగుళూర్ స్యూవన్ హాస్టల్‌లో సీటొచ్చింది, యూకెజీలో వాడికి, షూస్, టై, డ్రెస్, లెదర్ సూట్‌కేస్, వాచ్ తీసుకోవాలి. వాడు డే ఆఫ్టర్ టుమారో వెళ్ళి జాయి నవ్వాలి" గర్వంగా చెప్పాడు అబ్రావ్.

"ఓ ఐసీ మా బ్రదరిల్లా షాప్ కూడ అక్కడే ఉంది. కమాన్, పద, హర్రీ అప్" ముందుకు నడుస్తూ శుబ్రావ్.

"అబ్బబ్బా డర్టీ రోగ్స్, మున్సిపాలిటీ రోగ్స్, లేజీ వాళ్ళండీ, పందులు, మనుషులు కలిసి జీవిస్తున్నారు

## సుమసమరం

నవ్వుకుంటూ చీకటి చెట్ల సందులో
నడుస్తున్నాయి ఒక పువ్వు ఒక తుమ్మెద
సందులో కాపలా ఉన్న ముళ్ల గొంగళి
ముడుచుకుంటూ నడుచుకొచ్చింది-
పూవు తుమ్మెదల వైపు
పూవు అందం చూసి ఏమనుకుందో
ఏమో చచ్చినట్లు పడిపోయింది
ఏమయిందోనని ఆర్తిగా దగ్గరికి
వచ్చి వంగిన తుమ్మెద మీద పడి
కలబడి తుమ్మెదను చంపింది
వణుకుతూ నిల్చున్న పూవువైపు అడుగులేసింది
దగ్గరకు వచ్చిన ముళ్లగొంగళి ముళ్ల కత్తులతో
మెల్లగా గుచ్చి,
సుతిమెత్తగా నడిచిపోయింది పూవు
మరురోజు గొంగళి, తుమ్మెదల
హత్య వార్తలు విన్న పూలు
ముళ్ల కత్తుల్ని పదునుపెట్టాయి
న్యాయ సంరక్షణకు జరిగే
సమరంలో పాల్గొనాలని
సుమాలు నిశ్చయించాయి.

-టి. అమూల్య

అంతా. దర్టీ. సీ, ఆ మ్యాన్‌హోల్‌పై 'దక్కన్' మాయం, ఎంత డేంజర్ ఇటు రండి. ఈ సైడ్ వాక్ సేఫ్టీ" అప్రావ్.

"బస్ స్టాప్‌లో బస్ ఆపరేం? జనం తీరుగా ట్రాఫిక్ లేదు" నోరెళ్ళబెట్టాడు శుభ్రావ్.

"ఇటీజ్ సిటీ ఫార్మాలిటీ, దట్సాల్" అవి అంతే- ఆగవు, ఆగితే సాగవు. చిన్న స్టేజీల్లో ఆగడం, డ్రైవర్స్ ప్రిస్టేజీగా భావిస్తారు. అంతే" బళ్ళుమన్నాడు అప్రావ్.

చివరికి బస్ ఎక్కారు.

"శుభ్రావ్, బస్‌లో లేడీస్ సీట్లో జెంట్స్, జెంట్స్ సీట్లో లేడీస్, మ్యానర్ లెస్ ఏమిటీ?" మళ్ళీ చర్చ ప్రారంభిస్తూ అప్రావ్.

"ఓ అదా, ఇక్వాలిటీ అంటే ఇదే. డిసీప్లెన్ క్వొచ్చెన్. ఏం చేద్దాం" తల మీద జుట్టు ఉందో ఊడిందో అని తడుముకుంటూ, తెలుగు హీరో తల గుర్తొచ్చి శుభ్రావ్ బస్ దిగాడు.

"అప్రావ్, బిగ్‌బజార్‌లో ఏ షాప్‌లోకి ఎంటరవుదాం? లెఫ్టా, రైటా? జస్ట్ కాఫీ సిప్‌చేసి వెళ్దాం ఓ.కే." మళ్ళీ శుభ్రావ్.

"బ్లడీ ఫూల్, టీ, కాఫీ అంటూ మొదలుపెట్టాడే" మనసులో అప్రావ్.

"ఫస్ట్ ఫ్లోర్‌లో డ్రెస్ మెటీరియల్, సెకండ్ ఫ్లోర్‌లో లెదర్ మెటీరియల్, థర్డ్ ఫ్లోర్‌లో వాచ్ సెంటర్ ఉన్నాయని ఆ బోర్డ్‌లో నోటిఫై చేశారు కదా. పద వెళ్దాం" అంటూ శుభ్రావ్, అప్రావ్ అందులోకి దూరారు.

"ఓ యస్, పద. అన్నట్టు.. శుభ్రావ్- ఎస్టర్ డే మీ ఆఫీసులో బాస్ ఎవరిమీదో ఫైయిర్ అవుతున్నాడు, వై?" అడిగాడు అప్రావ్.

అదా ఫైళ్ళు క్లియర్ కాలేదని, అన్నట్టు ఆయనకు ఫైల్స్ ఉన్నాయి కదా. పల్స్ వేగం, హార్ట్ ప్రాబ్లమ్, షుగర్ పేషంట్.. అబ్బో అబ్బో..." బళ్ళున నవ్వుతూ శుభ్రావ్.

మళ్ళీ అతనే- "అన్నట్టు మా బాస్ వైఫ్, కొంచెం మాడ్రన్. ఇక్వెల్ రైట్స్ బాపతు. ఆమెను ఏం అనలేక, ఆఫీసులో ఇలా బిహేవ్ చేస్తుంటాడు".

"హల్లో సార్, కమాన్, కమాన్, వెరీ సింపుల్ పజిల్, వన్ క్యాట్, టూ ర్యాట్స్, షాప్ బాయ్ పలుకరింపు-

ఆశ్చర్యంగా, 'ప్రపంచీకరణ మాయాజాలం గ్లోబ్‌లో చూస్తున్నారు' అప్రావ్, శుభ్రావ్. ■

## నీలిసిఫారస్

బక్క నౌకరులు
బతుకు బండి
పని దినాల్లో
అన్ని వేళల్లో
బరువు మోత
చమట ఊట
చాయ్ మీద చాయ్
ఫైళ్ళ మోత
ఉత్తరాల రాత
కుటుంబ ఒత్తిడి
కార్యాలయ ఒత్తిడి
రాక్షస ఒత్తిళ్ళు
కళ్ళు లొట్టలై
గుండెగూళ్ళు కూలి
జీవచ్ఛవాలైనా!
నీలి నిందలు
నీలి సిఫారస్‌లు
నీలి ఫోన్‌కాల్‌కు
పచ్చనోట్ల తూనిక
ఒక్క నీలి సిఫారస్
బక్కగూడును కూల్చింది
యజమాని గుండె ముక్కలైతే
ఇల్లాలి శోకం / కన్నీటి నదం
బడిపిల్లలు 'ఓనమాలు'
నీటి పలకమీద రాతలు
దుమ్ము కమ్మిన భవితలు
నీలిసిఫారస్ / నిగ్గు తేలింది
నిప్పు కణికవే / అగ్ని కీలమై
నిజం తెలిసింది
ఐతే అది:
పగిలిన గుండెను / అతుకుతుందా!
మానసిక క్షోభను / మలిపి వేస్తుందా!
కాల ప్రవాహానికి / ఎదురీదుతుందా!
కార్చిన కన్నీటి నదం,
ఆనంద బాష్పనదమౌతుందా!
కుంటుబడ్డ కుటుంబాలకు
సతతం సంకటాల సంకెళ్ళే!

-పి. వెంకటరెడ్డి